ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 30.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో 7 వేల 823 కోట్ల రూపాయల విలువైన పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

2. పెరుగుతున్న వేసవి ఎండల దృష్ట్యా అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

3. 2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రెట్టింపు పరిమాణంలో విత్తనాల నిల్వలు ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

4. కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీని “తెలంగాణ రక్షణ సేన” పేరుతో రిజిస్ట్రేషన్ చేసేందుకు భారత ఎన్నికల సంఘం అనుమతిచ్చింది.

**కిషన్ రెడ్డి**

మాడవసారి దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మే 10వ తేదీన తెలంగాణకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుమారు 7 వేల 823 కోట్ల పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో పలు రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేయడంతో పాటు జాతీయ రహదారి నిర్మాణ పనులకు

ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో వెయ్యి కోట్ల కేంద్ర నిధులతో నిర్మిస్తున్న కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయం, తార్నాక లోని నేషనల్ సైన్స్ సెంటర్, జహీరాబాద్ లోని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వివిధ స్థాయిలలో నిర్మాణ దశలో ఉన్నాయని, అలాగే వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను కూడా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి పని చేస్తున్నారని మంత్రి చెప్పారు. మెట్రో ఫేజ్ 2 కు రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీపీఆర్ లు ఇవ్వవలసి ఉందని, అనుమతులకు తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి హామి ఇచ్చారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని భ్రష్టుపంటించాయని మంత్రి విమర్శించారు.

బైట్ ... కిషన్ రెడ్డి

ఎం.ఎస్.ఎం

**BHATTI:**

పెరుగుతున్న వేసవి ఎండల దృష్ట్యా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాభవన్ లో ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. గృహ, వ్యవసాయ రంగాల నుండి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొరత ఏర్పడకుండా నివారించేందుకు ఎక్స్చేంజ్ ల ద్వారా అదనపు విద్యుత్ ను సేకరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని జనరేషన్ యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పని చేసేలా చూడడంతో పాటు ఆసుపత్రులు, తాగునీటి పథకాలు వంటి అత్యవసర సేవలకు నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని అన్నారు. వినియోగదారులందరికీ నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ ను అందించడమే తమ ప్రభుత్వ ప్రాధమిక లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ సంస్థలు నిరంతరం సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని భట్టి విక్రమార్క కోరారు.

**DESK**

**PONNAM:**

అభివృద్ధి, సంక్షేమం కోసం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. 21 కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్య సేకరణ ప్రక్రియన సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక సూపర్ వైజర్లను నియమించాలని, టార్పాలిన్ల వంటి పరికరాలను అందజేయాలని సూచించారు. రవాణాలో జాప్యాన్ని నివారించడానికి తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని అన్నారు. విధుల్లో నిర్లక్షం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వేసవి తాగునీటి ఎద్దడిని నివారించాలని, ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**DESK**

**PONGULETI:**

హైదరాబాద్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో కొత్త జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డుల పంపిణిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ 15 రోజుల్లోగా కార్డులు అందుతాయని హామీ ఇచ్చారు. కొత్త విధానం ద్వారా దాదాపు 46 వేల మందికి అర్హత లభిస్తుందని అన్నారు. ఈ ప్రక్రియ అత్యంత పాదర్శకంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ తుది గణాంకాలను వినియోగిస్తుందని మంత్రి తెలియజేశారు.

**DESK**

**RAMACHANDAR RAO:**

రాష్ట్రంలో కుప్పకూలిన వరి ధాన్యం కొనుగోలు వ్యవస్థను ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. భువనగిరి లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతులకు కనీసం సౌకర్యాలు లేక పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. మౌలిక వసతుల కొరత కారణంగా ధాన్యం మొలకెత్తుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ... రైతుల ఈ పరిస్థితికి అధికార పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కేంద్రం నుంచి నిధులు అందుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా

వ్యవహరిస్తోందని ఆరోపించారు. వ్యవస్థలో ఉన్న ఒత్తిడికి ఐకేపీ కేంద్రం ఇంచార్జ్ ఆత్మహత్యాయత్నమే నిదర్శనమని పేర్కొన్నారు.

**DESK**

**TUMMALA:**

2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి విత్తనాల లభ్యతపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి అవసరమైన 19.42 లక్షల క్వింటాళ్ల కంటే రెట్టింపు పరిమాణంలో విత్తనాలను నిల్వ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాలపై పోలీసుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని, సరిహద్దుల వద్ద నిఘా పెంచి అక్రమంగా వచ్చే హెచ్ టి కాటన్ ను అరికట్టాలని అన్నారు. నాణ్యతా నియంత్రణకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని, పారదర్శకమైన లైసెన్సింగ్ విధానాన్ని అనుసరించాలని కోరారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా కో మార్కెటింగ్ పై విధించే అంశాన్ని పరిశీలించాలని అన్నారు.

**DESK**

**KAVITHA:**

కల్వకుంట్ల కవిత స్థాపించిన కొత్త రాజకీయ పార్టీ తెలంగాణ రక్షణ సేన పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించేందుకు భారత ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. మేడ్చల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మొదట తెలంగాణ రాష్ట్ర సేన అన్న పేరును ప్రతిపాదించినప్పటికీ పబ్లిక్ నోటిసు కోసం కమిషన్ ఈ ప్రత్యామ్నాయ పేరును ఆమోదించింది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసానికి అందిన అధికారిక లేఖ ప్రకారం ఈ ఆమోదిత పేరును జాతీయ, స్థానిక వార్తా పత్రికలలో ప్రచురించాల్సి ఉంటుంది. 30 రోజులలోపు ప్రజల నుంచి ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాల్సి ఉంటుంది.

**DESK**

**ఆది శ్రీనివాస్**

రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కుంటలను తిరిగి స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, నాంపల్లి చెరువు బండ్ ను 2 కోట్ల 69 లక్షలతో సుందరీకరణ చేసే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ ... అది శ్రీనివాస్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**నకిలీ విత్తనాలు**

నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, హెచ్ టి పత్తి గింజలు పూర్తిగా రాష్ట్రంలో నిషేధించడం జరిగిందని ఎవరు వాటిని అమ్మడం, కోనడం చేయకూడదన్నారు.

బైట్ ... హరిత, ఆసిఫాబాద్ కలెక్టర్

పిటిసి, ఆసిఫాబాద్

**RAJANNA SIRCILLA:**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల పంటలకు మద్దతు ధర లభిస్తుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్  తెలిపారు. జిల్లాలోని నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని అదికారులను ఆదేశించారు.

**PTC, RS**

**AP-RESULTS:**

ఆంధ్రప్రదేశ్ 2025-26 సంవత్సరానికి గాను 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలను మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. మొత్తం 6 లక్షల 30 వేల మంది విద్యార్థులు హాజరు కాగా, 85.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**DESK**

**MEDCHAL:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఈరోజు తూముకుంట లోని ఒక పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో చేసే దుష్ప్రచారాన్ని నమ్మి, ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమిగూడవద్దని కోరారు.

**DESK**



**RAMCHANDER RAO: BJP State President N. Ramchander Rao criticized the Congress government for the collapsed paddy procurement system after visiting centers in Bhongir. Highlighting the distress of farmers whose grain is sprouting due to a lack of basic facilities, he warned that the ruling party would face the consequences of the farmers' plight. Rao condemned the government's negligence despite receiving central funds and cited the suicide attempt of an IKP center in-charge as proof of systemic pressure. Alleging a conspiracy between millers and officials, he demanded immediate action from the Chief Minister to provide gunny bags and transportation. He urged farmers to remain hopeful and threatened statewide protests if the government failed to procure every grain and fulfill its promises. DESK 11**

**PONNAM: Minister Ponnam Prabhakar conducted a review meeting in Chigurumamidi as part of the 99-day Action Plan for Welfare and Development. He instructed officials to ensure a seamless paddy procurement process across 21 centers by appointing dedicated supervisors and providing essential equipment like tarpaulins. Warning against negligence, he emphasized the need for adequate lorry availability to prevent transport delays. The Minister also directed authorities to address summer drinking water shortages, expedite Indiramma housing projects, and boost student enrollments through the Badibata program. Additionally, he called for active participation in the Vana Mahotsavam to enhance the region's green cover. He urged the administration to remain vigilant and proactive in resolving public grievances and ensuring the timely implementation of government schemes. DESK 11**

**BHATTI:** **Deputy Chief Minister and Energy Minister Mallu Bhatti Vikramarka held a high-level review at Praja Bhavan to ensure uninterrupted power supply amid rising summer temperatures. Acknowledging the surge in demand from domestic and agricultural sectors, he instructed officials to procure additional power through exchanges to prevent shortages. The Minister prioritized consistent supply to essential services like hospitals and drinking water schemes while directing all generation units to operate at full capacity. He urged power utilities to maintain constant coordination and alertness, emphasizing that providing reliable, quality electricity to all consumers remains the government's primary goal. DESK 9**



**TUMMALA:** **Agriculture Minister Tummala Nageswara Rao reviewed seed availability for the 2026 Kharif season with officials and company representatives, ensuring that nearly double the required 19.42 lakh quintals are stocked. He ordered strict measures against spurious seeds through police coordination and border security to block illegal HT cotton. The Minister emphasized quality control via lab testing, transparent licensing, and potential curbs on co-marketing to protect farmers. Additionally, he met with Development Innovation Lab representatives regarding a weather-alert pilot project using SMS and WhatsApp to help farmers mitigate climate risks, directing the Agriculture Director to evaluate the proposal for state cooperation. DESK 10**

**AP-RESULTS:** **Andhra Pradesh Minister Nara Lokesh released the state Class 10 public examination results for the 2025-26 academic year via the X platform. Out of the 6.30 lakh students who appeared for the exams held between March and April, the state recorded an overall pass percentage of 85.25%. Girls outperformed boys with a pass rate of 87.90% compared to 82.68%. Students can download their marks memos from the official website or access results through the designated WhatsApp number 9552300009. Parents and students expressed satisfaction with the timely release and the convenient digital access provided by the government. DESK 9**

**SC-AIIMS:** **The Supreme Court strongly rejected an AIIMS plea to stall the 30-week pregnancy termination of a 15-year-old rape survivor, emphasizing that the victim's lifelong trauma outweighs rigid time limits. A bench led by Chief Justice Surya Kant urged the Centre to amend laws for rape survivors to allow**

**terminations beyond 20 weeks, advocating for an organic legal framework. The court maintained that unless there is a permanent medical disability, the procedure must proceed, asserting that the final decision rests with the concerned individual. AIIMS was further directed to provide necessary counseling to the survivor's parents during this process. DESK 9**



**<u>KAVITHA:</u> The Election Commission of India has permitted the registration process for Kalvakuntla Kavitha's new political party under the name 'Telangana Rakshana Sena.' Although she initially proposed 'Telangana Rashtra Sena' at a meeting in Medchal, the commission approved the alternative name for public notice. According to an official letter delivered to her Banjara Hills residence, Kavitha must now publish this approved name in national and local newspapers to invite any public objections within thirty days. Final registration will proceed only after completing these mandatory formalities, including submitting the party constitution and necessary documents to the commission. DESK 9**

**<u>PONGULETI:</u> Minister Ponguleti Srinivas Reddy commenced the distribution of new journalist accreditation cards at the State Housing Corporation office in Hyderabad. He assured that all eligible journalists would receive cards within 15 days, noting that the new policy expands eligibility to nearly 46,000 individuals. The Minister emphasized a transparent process and stated that the government would use the final data to effectively implement welfare schemes for journalists. DESK 6**

**<u>AP-RESULTS:</u> Andhra Pradesh Minister Nara Lokesh released the state Class 10 public examination results for the 2025-26 academic year via the X platform. Out of the 6.30 lakh students who appeared for the exams held between March and April, the state recorded an overall pass percentage of 85.25%. Girls outperformed boys with a pass rate of 87.90% compared to 82.68%. Students can download their marks memos from the official website or access results through the designated WhatsApp number 9552300009. DESK 7**

**<u>RAJANNA SIRCILLA:</u> Rajanna Sircilla District Collector Garima Agarwal inspected the Nerella procurement center, affirming that government centers ensure minimum support prices for farmers. She directed officials to maintain quality**

standards and streamline grain transport to designated mills. Highlighting state incentives like the bonus for fine paddy and the new oil palm factory in Narmetta, she encouraged farmers to transition toward profitable fine rice and oil palm cultivation. PTC/RS 6



<u>FERTILIZER:</u> The Telangana Agriculture and Farmers Welfare Commission, led by Chairman M. Kodanda Reddy, met with Amazon representatives and department officials to discuss online fertilizer and pesticide sales. The Chairman strictly prohibited the sale of toxic or banned chemicals that threaten public health and the environment. Amazon pledged to remove prohibited products and comply with all government regulations. Officials warned that legal action would follow any violations of these safety guidelines. DESK 7

<u>MEDCHAL:</u> Medchal-Malkajgiri Collector Manu Choudhary inspected a petrol bunk in Thumkunta and assured the public of sufficient fuel reserves. He urged citizens not to panic or crowd bunks based on social media rumors, stating that supplies from oil depots are steady. Officials have been instructed to ensure no bunk runs dry in the district. DESK 5

<u>SIR:</u> Telangana Additional CEO Vasam Venkateswarlu, IAS, reviewed the Special Intensive Revision program in the Malakpet constituency, where voter mapping stands at only 29.17%. He directed officials and booth-level officers to expedite the process within a week through door-to-door verification and cooperation from political parties. He emphasized linking eligible 2025 voters with 2002 lists to ensure an accurate registry. DESK 6

<u>KISHAN REDDY:</u> Union Minister Kishan Reddy announced that the Central Government is prioritizing Telangana's development, with Prime Minister Narendra Modi scheduled to visit the state on May 10th. This marks the Prime Minister's first visit to Telangana in his third term, during which he will inaugurate and lay foundations for projects worth approximately 7,823 crore. Key initiatives include strengthening the railway network, with ongoing projects valued at 85,000 crore, and extending MMTS services from Hyderabad to Yadagirigutta. Furthermore, work on the Sammakka-Sarakka Central Tribal University and the PM Kakatiya Textile Park in Warangal is progressing. To mark the occasion, a massive public meeting is being organized at Parade Grounds in

**Hyderabad, highlighting the industrial and infrastructural growth of the region. DESK 11**



**WHIP: Government Whip and Vemulawada MLA Adi Srinivas laid the foundation stone for the beautification of Nampally Cheruvu Bund with an investment of 2.69 crore. During the event, he emphasized the government's commitment to reviving and developing encroached lakes, canals, and ponds across the state to restore their natural significance. Speaking to Akashavni Adi Srinivas said ... PTC/RS (BYTE – ADI) 5**

**HEADLINES**

**1. Union Minister Kishan Reddy Announces PM Modi Will Launch Projects Worth ₹7,823 Crore During Telangana Visit**

**2. Deputy CM Bhatti Vikramarka Prioritizes Uninterrupted Power Supply Amid Rising Summer Demand**

**3. Agriculture Minister Tummala Nageswara Rao Ensures Double Seed Stocks for 2026 Kharif Season. He emphasized protecting farmers' interests through strict quality control, lab testing, and transparent licensing.**

**4. ECI Grants Permission for Party Registration Process for Kalvakuntla Kavitha's new political party, titled 'Telangana Rakshana Sena'; Thirty-Day Deadline Set for Public Objections.**

**ORDER**

**KISHAN REDDY – BHATTI – PONNAM - PONGULETI – RAMCHANDER RAO**

**BREAK**

**TUMMALA – KAVITHA – RAJANNA SIRCILLA – WHIP - AP RESULTS – SIR – MEDCHAL – FERTILIZER – SC AIIMS – OTHER ITEMS IF ANY….**